ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 180

శుక్రవారం 3 జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR, RANGAREDDY, MEDAK, ADILABAD


## తుది జట్టు కూర్పుపై సమాలోచనలు

- కసరత్తు చేస్తున్న గంభీర్, రోహిత్
- రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ జట్టులోకి?
- పిచ్ పరిశీలించిన తర్వాతే ప్రకటిస్తామన్న గంభీర్

07





02

## అసదుద్దీన్ పిటిషన్ విచారణకు సుప్రీం ఒకే

## బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర



02

- బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది
- తీవ్రవాదులు స్వేచ్ఛగా వచ్చి హత్యలు చేసి వెళ్తున్నారు
- ఇండియన్‌ఆర్మీపై సీఎం మమతా బెనర్జీ ఫైర్

# సంక్రాంతి నుంచే రైతు భరోసా

## 5వ తేదీ నుంచి 7వరకు దరఖాస్తుల స్వీకరణ



- రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే యోచన
- అసలుసిసలు సాగుదారులకే సాయం
- సాగు చేసే వారందరికీ రైతుభరోసా
- కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయం
- ప్రభుత్వానికి ఇచ్చేందుకు నివేదిక సిద్ధం

**తెలంగాణ రైతులకు కాంగ్రెస్ సర్కారు సంక్రాంతి పండుగకు ముందు భారీ శుభవార్త తెలిపింది. రైతాంగానికి మేలు చేసే విధంగా ఇప్పటికే రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసాకు కూడా లైన్ క్లియర్ చేసింది. గురువారం మరోసారి భేటీ అయిన క్యాబినెట్ సబ్ కమిటీ.. రైతు భరోసా పథకం అమలు తీరు తెన్నులపై చర్చించింది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క్ అధ్యక్షతన జరిగిన ఈభేటీలో రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేసే అంశంపై తుదినిర్ణయం తీసుకుంది.**

**హైదరాబాద్, రోమింగ్‌న్యూస్:** రైతు భరోసాపై చర్చించిన కేబినేట్ సబ్‌కమిటీ ఇక సాగురైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు మంత్రివర్గ ఉపసంఘం గురువారం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు దరఖాస్తులు తీసుకునే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతు భరోసాను చెల్లిస్తామన్న

మిగతా 2 లో



# నలుగురికి ఖేల్‌రత్న

## 32మందికి అర్జున అవార్డులు

- ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలు
- ధ్యాన్‌చందన్‌పురస్కారాలు ప్రకటించిన కేంద్రం
- 17న అందించనున్న రాష్ట్రపతి ముర్ము
- అర్జున అవార్డుకు ఇద్దరు తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు
- తెలంగాణ నుంచి దీప్తి జివాంజి, ఏపీ నుంచి జ్యోతి



న్యూఢిల్లీ, రోమింగ్‌న్యూస్: క్రీడా రంగంలో విశేష ప్రతిభకనబరిచిన క్రీడాకారులను అవార్డులతో కేంద్రం గౌరవించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలకు నలుగురిని ఎంపిక చేసిన కేంద్రం.. అర్జున అవార్డుకు 32మందిని, ద్రోణాచార్య అవార్డుకు ఐదుగురిని ఎంపిక చేసింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలకు ఎంపిక చేసింది.

## హాస్టల్ బాత్రూంలలో రహస్య చిత్రీకరణ

- సీఎంఆర్ కాలేజీ విద్యార్థినులు ధర్నా
- ఆందోళనపై మహిళా కమిషన్ స్పందన
- సుమోటాగా కేసు నమోదు
- నివేదిక ఇవ్వాలని కమిషనర్‌కు ఆదేశం
- వార్డెన్‌ను తొలగించామన్న ప్రిన్సిపాల్



**హైదరాబాద్,రోమింగ్‌న్యూస్:** మేడ్చెల్ సీఎంఆర్ కాలేజీలో బాత్రూంలో దశ్యాలను చిత్రీకరించారని బుధవారం విద్యార్థినులు ధర్నాకు దిగిన వ్యవహారంలో వివాదం చెలరేగింది. దీంతో తెలంగాణ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. కాలేజీ ఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 2 లో



## విచారణకు రావాల్సిందే!

- బీఎల్‌ఎన్‌రెడ్డి, అరవింద్‌కు ఈడీ నోటీసులు
- గడువు కోరిన అధికారులకు మరోసారి నోటీసులు
- నిన్న గైర్హాజరైన బీఎల్ ఎన్ రెడ్డి
- నేడు రావాల్సి ఉండగా టైమ్ కోరిన అరవింద్
- ఫార్ములా -ఈ కార్ రేస్‌లో కీలక పరిణామం

02



02

## ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం

- జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెల్లడి
- ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకసభ్య కమిషన్ బహిరంగ విచారణ

## ఖజానాను ఖాళీ చేసిన బీఆర్ఎస్

- ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది
- పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

02





## రైతు భరోసాపై షరతులా?

వ్యవసాయం చేసుకోనిస్తారా? లేదా?

- అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం
- సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్

## సంస్థ లక్ష్యాన్ని సాధించాలి

- కంపెనీ భవిష్యత్‌కు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి
- పని గంటలను మెరుగు పర్చుకోవాలి
- సింగరేణి సీఎండీ బలరాం పిలుపు

02





## అసదుద్దీన్ పిటిషన్
# విచారణకు సుప్రీం ఒకే

**న్యూఢిల్లీ,జనవరి 2:** 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. 1947, ఆగస్టు 15వ తేదీ నాడు మతపరమైన స్థలాల అంశంలో ఎటువంటి చట్టం అమలులో ఉందో, అదే తరహా విధానాన్ని మెయిన్‌టేన్ చేయాలని ఆ పిటిషన్‌లో కోరారు. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో విచారణ చేపట్టింది. ప్రార్థనా స్థలాలకు చెందిన కేసులతో లింకున్న వాటికి అసద్ పిటిషన్‌ను జోడించాలని సుప్రీం ఆదేశించింది. ఫిబ్రవరి 17వ తేదీ ఆ పిటిషన్‌పై విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ అసదుద్దీన్ తరపున అడ్వకేట్ నిజాం పాషా వాదించారు.

# నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

**హైదరాబాద్, జనవరి 2:** కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.

# కొనసాగుతున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్, జనవరి 2:** రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉపాధ్యాయుల సమ్మె కొనసాగుతోంది. 24వ రోజు ఉద్యోగులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ట్వీట్లను ఫ్లెక్సీ కొట్టించి నిరసన తెలిపారు. ఇక సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల ఫొటోలను ఫేస్ మాస్కులుగా ధరించిన నిరసన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆయా జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులు భారీ ర్యాలీ తీశారు. కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎస్ఏ ఉపాధ్యాయుల రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. విద్యాశాఖలో ఎస్ఎస్ఏ ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు పలు జిల్లాల్లో వంటా వార్పు కార్యక్రమం కూడా నిర్వహించారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. నారాయణపేట, ఆదిలాబాద్, జనగామ, జోగులాంబ గద్వాలతో పాటు పలు జిల్లాల్లో వంటా వార్పు నిర్వహించారు.

# బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర..

## ఇండియన్‌ఆర్మీపై సీఎం మమతా బెజర్జీ ఫైర్



**కోల్‌కతా, జనవరి 2 :** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లాదేశీయుల చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూ ప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు. అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శించింది. కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు. మరోవైపు సరిహద్దులో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని స్పష్టం చేశారు. కాగా, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. 'మాకు శత్రుత్వం లేదు. కానీ గూండాలను ఇక్కడకు అనుమతిస్తున్నారు. వారు నేరాలకు పాల్పడి సరిహద్దు దాటి తిరిగి వస్తున్నారు. ఈ చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. ఇందులో కేంద్రం పాత్ర కూడా ఉంది' అని అన్నారు. బెంగాల్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆజ్యం పోసే ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరసనలు తప్పవంటూ కేంద్రాన్ని హెచ్చరించారు.

# ఖజానాను ఖాళీ చేసిన బిఆర్ఎస్

## ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వస్తుంది.. పార్టీ కార్యకర్తల భేటీలో మంత్రిపొన్నం

**సిద్దిపేట,జనవరి2 :** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం రూ.30 వేల కోట్లు కేటాయించామన్నారు. కేబినెట్ సబ్ కమిటీలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటాం. సంక్రాంతికి రైతు భరోసా, త్వరలోనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పారదర్శకంగా ఉంటుంది. నిజమైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తం. కార్యకర్తలకు అందుబాటులో ఉంటా.. నా గెలుపుకు మీరంతా కష్టపడి పనిచేశారు. ఈ ప్రాంతానికి ఏం ఇచ్చిన రుణం తీర్చుకోలేను. ఎంత చేసినా తక్కువే.. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి.. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా పనిచేయండి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున్న తీసుకువెళ్లాలి. హుస్నాబాద్?కు 250 పడకల హాస్పిటల్ మంజూరు అయింది. ' అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

# సంక్రాంతి నుంచే రైతు భరోసా

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వం.. నాలుగో తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబులు సభ్యులుగా ఏర్పాటైన ఉపసంఘం ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై చర్చించింది. రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ.. గురువారం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి మంత్రివర్గ సభ్యులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# విచారణకు రావాల్సిందే!

## నేడు ఈడీ ముందుకు హాజరుకానున్న అరవింద్

**హైదరాబాద్, జనవరి 2:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన దుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు దుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది. కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

## రైతు భరోసా కమిటీలతో
# కాలయాపన

**హైదరాబాద్,జనవరి 2 :** కౌలు రైతులు, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని భాజపా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. గతేడాది డిసెంబరు 28 నాటికే ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? రైతులను ఆదుకునే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? రైతు కూలీలకు ఆర్థిక భరోసా దక్కకుండా అడ్డుకుంటున్నదెవరు? రైతు భరోసాపై సబ్ కమిటీ వేసి 5 నెలలు గడచినా.. విధివిధానాలు ఖరారు చేయలేదు. ఈ నెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవాలని భాజపా డిమాండ్ చేస్తోందని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# సంస్థ లక్ష్యాన్నిసాధించాలి

## సింగరేణి సీఎండీ బలరాం పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం, : సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగికి సమాజంలో మంచి గౌరవం గుర్తింపు లభిస్తున్నాయని మనల్ని ఉన్నత స్థాయిలో నిలబెడుతున్న సంస్థ భవిష్యతే ప్రతీ ఒక్కరికీ ప్రథమ ప్రాధాన్యం కావాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన 8 గంటల పాటు అంకితభావంతో పనిచేయాలన్నారు. నూతన సంవత్సరం నేపథ్యంలో గురువారం సింగరేణి భవన్ లో ఉద్యోగులందరినీ ఉద్దేశించి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉంటుందని పనిచేసే వారికి తగిన గుర్తింపు నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ నాణ్యతతో కూడిన ఉత్పత్తి ఉత్పాదక సాధించాలని ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఎ సోలార్ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం

## జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ వెల్లడి



**నిజామాబాద్ :** షెడ్యూల్డ్ కులాల్లో ఉపవర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన ఏక సభ్య కమిషన్ గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లో బహిరంగ విచారణ నిర్వహించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధులు, గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, న్యాయవాదులు, షెడ్యూల్డు కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారి నుండి వినతులు స్వీకరించి, వర్గీకరణపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. మాలలు, మాదిగలు, జంగములు, చిందులు, బేడ బుడగ జంగములు, బైండ్ల, మంగులతో పాటు వివిధ వర్గాల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను తెలియపరుస్తూ విజ్ఞాపనలు అందజేశారు. బహిరంగ విచారణ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. అభిప్రాయాలు వెల్లడించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అంశంపై అన్ని వర్గాల వారి అభిప్రాయాలను తెలుసుకుని, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ మేరకు కమిషన్ ఇప్పటివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను కలుపుకుని 9 జిల్లాలలో తన పర్యటనను పూర్తి చేసుకుందని, అందరి అభిప్రాయాలను సేకరించామని తెలిపారు. వర్గీకరణ అంశంతో పాటు సామాజిక స్థితిగతులకు సంబంధించి షెడ్యూల్డ్ కులాలకు చెందిన అన్ని వర్గాల వారు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా కమిషన్ కు తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అన్ని ఉమ్మడి జిల్లాలలో పర్యటించి, అందరి అభిప్రాయాలను సేకరించిన మీదట ప్రభుత్వానికి కమిషన్ సమగ్ర నివేదిక సమర్పిస్తుందని తెలిపారు. అంతకుముందు ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహం వద్ద కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డీ.ఎస్.సీ.డీ.ఓ లు నిర్మల, రజిత తదితరులు స్వాగతం పలికారు.

# హాస్టల్ బాత్రూంలో రహస్య చిత్రీకరణ

మొదటి పేజీ తరువాయి

అమ్మాయిల బాత్ రూమ్‌లలో కెమెరాలు పెట్టి 300కు పైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. కళాశాలల ఛైర్మన్ గోపాల్ రెడ్డి విద్యార్థి సంఘాల నేతలతో చర్చలు జరిపారు. కాగా సీఎంఆర్ కాలేజీ ఘటనపై యాజమాన్యం నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మేడ్చల్ సీఎంఆర్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్ రూమ్‌లో విద్యార్థినుల నగ్న వీడియోలు చిత్రీకరించారని స్టూడెంట్స్ చేస్తోన్న ఆందోళనపై ఆ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణ స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..విద్యార్థినులు బుధవారం మధ్యాహ్నం తమకు కంప్లైంట్ చేశారని ఆయన తెలిపారు. కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లోని కొందరు అనుమానితులను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. వార్డెన్ టర్మినేట్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారని.. వారి కోరిక మేరకు హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి తొలగించామన్నారు. ఈ విషయంలో అండగా ఉంటామని విద్యార్థునులకు హామీ ఇచ్చామని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. హాస్టల్ సీసీ టీవీ ఫుటేజ్ పోలీసులకు ఇచ్చామని.. పోలీసుల విచారణకు పూర్తిగా సపోర్ట్ చేస్తామన్నారు. ఘటన నుండి హాస్టల్ వార్డెన్ ప్రీతిని మేం తప్పించినట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇప్పటికే మేం ఆమెను టర్మినేట్ చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఐదుగురు లేడి సీనియర్ స్టాఫ్‌తో కమిటీ వేసి విచారణ జరిపిస్తున్నామని తెలిపారు. స్టూడెంట్స్ మా పిల్లలతో సమానమని.. వారి భద్రతే మాకు ముఖ్యమన్నారు. నిందితులు ఎవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకొంటామని స్పష్టం చేశారు. హాస్టల్ బాత్ రూమ్‌లో మొబైల్ ఫోన్లు పెట్టి తమ నగ్న వీడియోలు చిత్రీకరిస్తున్నారంటూ సీఎంఆర్ కాలేజీ విద్యార్థునులు బుధవారం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. స్టూడెంట్స్‌కు మద్దతుగా విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగి.. కాలేజీ ఎదుట ఆందోళన చేస్తున్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు.. హాస్టల్ కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో కొందరిని అదుపులోకి

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 3
జనవరి 2025





# శ్రీలక్ష్మీనరసింహుని సన్నిధిలో నిత్య పూజలు







యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో నిత్య పూజల కోలాహలం గురువారం నెలకొన్నది. ప్రభాత వేళలో స్వామివారికి జరిగిన సుప్రభాత సేవ మొదలుకొని సుదర్శన హెూమము... శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి జరిగే నిత్య కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీవారి ఖజానాకు రూ. 17,45, 496 ఆదాయం సమకూరింది. దేవేరులకు విశేష పుష్పాలంకరణలో అలంకరణ చేసి... వజ్రవైఢూర్యాలతో అదృష్టంబజేసిన మీదట అష్టభుజ మండపంలో నిత్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారికి ఆరోగ్యం సేవ నిర్వహించారు అనంతరం దర్శనాలను కొనసాగించారు. సాయంత్రం జరిగిన జోడు సేవలలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కొండపైన గల శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కూడా జరిగాయి. మహాదేవునికి రుద్రాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు జూశెట్టి కృష్ణ గౌడ్, జటావత్ శంకర్ నాయక్, రామారావు, రాజన్ బాబు, వేముల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**గుట్ట గుడి ఖజానాకు రూ. 17,45,496 ఆదాయం**

శ్రీస్వామి వారికి గురువారం ఆదాయము రూ:- 17,45,496 వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్. భాస్కరరావు తెలిపారు.

**శ్రీ స్వామి వారికి 900 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**
**కళ్యాణ కట్ట 45,000/-**
**ప్రధాన బుకింగ్ 96,650 /-**
**సుప్రభాతం 4,400/-**
**బ్రేక్ దర్శనం 88,800/-**
**వ్రతాలు 53,600/-**
**వాహన పూజలు 22,300/-**
**%ఎXూ% దర్శనం 2,10,000/-**
**,ప్రచారశాఖ 1,01,200/-**
**పాతగుట్ట 13,230/-**
**కొండపైకి వాహన ప్రవేశం 2,50,000/-**
**యాదఋషి నిలయం 51,318/-**
**సువర్ణ పుష్పార్చన 65,548/-**
**శివాలయం 7,000/-**
**శాశ్వత పూజలు 40,000/-**
**పుష్కరిణ 1,400/-**
**ప్రసాదవిక్రయం 6,42,370/-**
**లాకర్స్ 360/-**
**అన్నదానం 18,015/-**
**విమాన గోపురం 10,505/-**
**ఇతర విభాగాల ద్వారా 23,800 ఆదాయం సమకూరినట్లు ఈఓ వివరించారు.**

## దేవాలయ ఉద్యోగుల బదిలీపై కమిషనర్ సానుకూల స్పందన

**ప్రమోషన్ పొంది బెనిఫిట్స్ అమలు కాని విషయంపై స్పందించిన కమిషనర్**

**టీఎన్జీవో నాయకులను సన్మానించిన అధ్యక్షులు రమేష్ బాబు... గుట్ట దేవస్థానం అధికారులు**



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: ఇటీవల బదిలీపై వివిధ దేవాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులలో అనారోగ్య సమస్యలున్న వారిని, భార్యా భర్తలు ఇద్దరూ ఉద్యోగం చేస్తున్న వారిని వెంటనే తమ మాతృ సంస్థలకు బదిలీ చేయాలనే విషయంలో దేవాదాయ కమిషనర్ సానుకూలంగా స్పందించడం పట్ల రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గజవెల్లి రమేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు. గురువారం టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు జనరల్ సెక్రెటరీ ముజీబ్ లకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞత పూర్వకంగా శాలువాలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో సంఘ నాయకుల తో కలిసి కమిషనర్ ను కలిసిన సందర్భంగా దేవాలయ ఉద్యోగుల పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఆయన మీడియా ప్రతినిధులకు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ వంటి చిన్న కేడరులలో పని చేస్తూ బదిలీ అయిన వారిని తిరిగి వారి వారి మాతృ సంస్థలకు బదిలీ చేయాలని చేసిన సూచనను కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ప్రధాన దేవాలయాల జెఏసి చైర్మన్ జి.రమేష్ బాబు, యాదగిరిగుట్ట ఏఈఓ, జూశెట్టి కృష్ణ, ఏఈఓ, ప్రతాప నవీన్ కుమార్, ఏఈఓ, దాసోజు నరేష్, పర్యవేక్షకులు, యెరకల దయానంద్ తదితర యాదగిరిగుట్ట దేవస్థానం అధికారులు టిఎన్జీవో నాయకులను కలిశారు. ఈ సందర్భంగా టిఎన్జీవో నాయకులకు దేవస్థానం అధికారులు పలు విషయాలపై అవగాహన కల్పించారు. మాతృ సంస్థల బదిలీల విషయంతో పాటు పేపర్ ప్రమోషన్ పొంది ప్రమోషన్ బెనిఫిట్స్ పొందలేకపోతున్న ఉద్యోగులకు వెంటనే సదరు బెనిఫిట్స్ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలనే విషయం పైన కూడా దేవాదాయశాఖ కమిషనర్ ను కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ప్రధాన దేవాలయల ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకొని కమిషనర్ వారికి విజ్ఞాపన పత్రాలు అందజేసి, మాట్లాడినందుకు గౌరవ టీఎన్జీవో రాష్ట్ర నాయకులు మారం జగదీశ్వర్ మరియు ముజీబ్ లకు ప్రధాన దేవాలయాల తరఫున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు భద్రతపై మరింత ఫోకస్...!!

**రోడ్ సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నాం**

**భువనగిరి ఎం.వీ.ఐ ఆనంద్ శ్యాంప్రసాద్**






ఆలేరు, జనవరి 2: (రోమింగ్ న్యూస్): విద్యార్థి దశలో ఉన్నప్పుడే రోడ్ సేఫ్టీ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని భువనగిరి మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్. ఆనంద్ శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలోని జేఎంజే స్కూల్లో గురువారం నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిద్దాం... రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని ఆయన చెప్పారు. మైనర్లకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. అందువల్ల డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాన్ని నడపడం నేరమని వివరించారు. విద్యార్థుల్లో ఈ విషయంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. స్కూటీలు, బైకులు విరివిగా వాడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. టాబ్లెట్ల కోసం, పాలు... పెరుగు కోసం... చిన్న చిన్న కిరాణా సామాన్ల కోసం తల్లిదండ్రులు బైక్ లను ఇచ్చి పంపుతుంటారని తెలిపారు. పరోక్షంగా ప్రమాదాలకు తల్లిదండ్రులే కారణమవుతున్నారని చెప్పారు లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని వివరించారు. దీనిపైన ఖచ్చితమైన అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో రోడ్డు భద్రత సందర్భంగా వివరించాలని గట్టి నిర్ణయం తీసుకోవడంతో పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వాహనాన్ని నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఆయన పిలుపునిచ్చారు. కారు నడుపుతున్నట్లైతే సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. రోడ్డు దాటడానికి సురక్షితమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. అంతేకాకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా అతివేగం ప్రమాదకరమని ఆయన హితవు చెప్పారు. నిర్లక్ష్యంగా ఓవర్టేక్ చేయడం వల్ల విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, భువనగిరి ఆర్టీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గుట్ట లడ్డూ తయారీకి మదర్ డెయిరీ నెయ్యి

**మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి**

**యాదగిరిగుట్టలో సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసిన మదర్ డెయిరీ చైర్మన్, డైరెక్టర్లు**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ఎప్పటిలాగే మదర్ డెయిరీ 'నెయ్యి'నే సరఫరా చేయడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట టెంపుల్ కు మునుపటిలాగే మదర్ డెయిరీ నెయ్యి సరఫరాకు అంగీకరించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. గురువారం యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి మదర్ డెయిరీ చైర్మన్ ఆధ్వర్యంలో డైరెక్టర్లు క్షీరాభిషేకం చేశారు. వైకుంఠ ద్వారం వద్ద మంత్రులు, ఎమ్మెల్యేల ఫొటోలతో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుమలలో కల్తీ నెయ్యి ఇష్యూ తెరపైకి వచ్చిన నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా.. జనవరి ఒకటి నుండి రాష్ట్రంలో ఎండోమెంట్ పరిధిలోకి వచ్చే అన్ని ఆలయాల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'విజయ డెయిరీ' నెయ్యిని మాత్రమే వాడాలని ప్రభుత్వం ఇటీవల జీవో జారీ చేసిందని గుర్తుచేశారు. యాదగిరిగుట్ట ఆలయానికి గత 35 ఏళ్లుగా కష్టనష్టాలకు ఓర్చి నాణ్యమైన మదర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేస్తున్నామని, కానీ ప్రభుత్వ నిర్ణయంతో యాదగిరిగుట్టకు మదర్ డెయిరీ నెయ్యి సరఫరాపై సందిగ్ధత ఏర్పడిందన్నారు. గత 35 ఏళ్లుగా తక్కువ ధరకే యాదగిరిగుట్ట ఆలయానికి మదర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేస్తున్నామని, ఉన్నపణంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. మదర్ డెయిరీ ఎదుర్కొనే ఇబ్బందుల గురించి సీఎం రేవంత్ రెడ్డికి వివరించామన్నారు. దీంతో ఎప్పటిలాగే యాదగిరిగుట్ట ఆలయానికి మదర్ డెయిరీ నెయ్యినే సరఫరా చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించారని వెల్లడించారు.

**మార్చి నెల వరకు మదర్ డైరీ నెయ్యి**

టెండర్ షెడ్యూల్ ప్రకారం మార్చి నెల వరకు యాదగిరిగుట్ట ఆలయానికి మదర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేస్తామని, తదుపరి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రకారం నడుచుకుంటామన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చొరవ వల్లే యాదగిరిగుట్టకు మదర్ డెయిరీ నెయ్యి సరఫరా అనేది సాధ్యమైందన్నారు. యాదగిరిగుట్టకు నెయ్యి సరఫరా నిలిచిపోతే ఉత్పన్నమయ్యే ఇబ్బందుల గురించి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకునే విధంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చూపిన చొరవ అనిర్వచనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు, సహకరించిన మంత్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదగిరిగుట్ట ఆలయానికి నాణ్యమైన మదర్ డెయిరీ నెయ్యిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్లు కల్లేపల్లి శ్రీశైలం, పుప్పాల నరసింహ, ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, రాంరెడ్డి, యాదగిరిగుట్ట మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గౌలీకార్ అరుణ రాజేష్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బిక్షపతి తదితరులు ఉన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 3
జనవరి 2025





## వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



నకిరేకల్ : నకిరేక ల్ పట్టణంలో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన చేసి 41 రోజులు పూర్తయిన సంద ర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. సుదర్శన, మహాలక్ష్మి హెూమం, శ్రీచక్రం వద్ద సామూహిక కుంకుమార్చన పూజలు అనంతరం, అన్నప్రసాదం పంపిణీ చేశారు ఆలయ కమిటీ ప్రతినిధులు బ్రహ్మదేవర లక్ష్మయ్య, బ్రహ్మదేవర పద్మ ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్య క్షులు బ్రహ్మదేవర రామ్మోహన్, వీర్లపాటి నర్సింహరావు, బ్రహ్మదేవర రమేశ్, శ్రీనివాస్, బి.నర్సింహరావు ఉన్నారు.

## పోలీస్ బాస్ ను కలిసిన జనగామ నూతన ఏ.ఎస్పీ



జనగామ,జనవరి 2 (రోమింగ్ న్యూస్) జనగామ లో నూతంగా బాధ్యతలను స్వీకరించిన అడిషనల్ ఎస్పీ పండరి చేతన్ నితిన్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అంబర్ కిషోర్ జనగామ నూతన ఏఎస్పీకి శాంతి భద్రతల పర్యవేక్షణలో పలు సూచనలు చేశారు. మహారాష్ట్ర కు చెందిన పండరి చేతన్ నితిన్ కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి 2022 సంవత్సరంలో ఐపిఎస్ కు ఎంపికై, గత ఏడాది శిక్షణ పూర్తి చేసుకొని ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో విధులు నిర్వహిస్తు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జనగామ ఏ. ఎస్పీ గా పండరి చేతన్ నితిన్ నిన్నటి రోజున బాధ్యతలు చేపట్టారు. జనగామలో పోలీసు ఉన్నతాధికారులతో పాటు పోలీసు యంత్రాంగాన్ని కూడా కొత్తగా పదుల సంఖ్యలో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో నియమించడం తో జిల్లా ప్రజలు శాంతి భద్రతలు ఇంకా చాలా బాగుంటాయని పలువురు అధికారులతో పాటు జిల్లా ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## రేపే లూయిస్ బ్రెయిలి జన్మదినోత్సవం

### జనగామ కలెక్టరేట్లో వేడుకలు

### అంధ దివ్యాంగులందరికీ ఆహ్వానం



జనగామ,జనవరి 2 (రోమింగ్ న్యూస్) : ప్రమాదవశాత్తు తన నాలుగవ ఏటనే రెండు కళ్ళు పోయినప్పటికీ అంధ్రుడిగా అనేక బాధలు అనుభవించినప్పటికీ, కష్టాలన్నింటినీ అధిగమించి అందుల కొరకు ఎంతో శ్రమించి ప్రత్యేక బ్రెయిలీ లిపిని తయారుచేసిన గొప్ప దైర్యశాలి, ఆదర్శవంతుడు అయిన స్వర్గీయ లూయిస్ బ్రెయిలీ జన్మదిన దినోత్సవ వేడుకలను జనగామలో రేపు అనగా జనవరి 4వ తేదీ శనివారం రోజున ఘనంగా నిర్వహిస్తున్నారు. జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశపు హాల్ లో జిల్లా మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే లూయిస్ బ్రెయిలి 216 వ జన్మదినోత్సవ వేడుకలలో అంధ దివ్యంగులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శాఖ అధికారిణి ఫ్లోరెన్స్ గురువారం ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలకు అంధ దివ్యాంగులే కాకుండా పాక్షికమైన అందత్వంతో బాధపడే వారు, వృద్ధులు అలాగే సమాజ సేవలో ఉత్సాహం ఉన్న వాళ్లంతా పాల్గొంటే అనేక విషయాలు తెలుసుకోవచ్చు. స్వచ్ఛంద సంస్థల ద్వారా, ప్రభుత్వం ద్వారా అందత్వ నివారణ కొరకు చేస్తున్న కృషిని, వారికి లభిస్తున్న ఉచిత సహాయ సహకారాలను గురించి పూర్తి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది. అందత్వ నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, వీరికి ప్రభుత్వం ద్వారా లభించే ఉచిత పథకాలను గురించి కూడా ఈ వేడుకల ద్వారా తెలుసుకునే అవకాశం లభిస్తుంది.

## జనగామలో నేడే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### జనగామ, బచ్చన్నపేట నర్మెట్ట తరిగొప్పుల అర్హులు హాజరవ్వాలి

### జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి



జనగామ, జనవరి 2 (రోమింగ్ న్యూస్) : జనగామ జిల్లా కేంద్రంలో ఈరోజు మూడవ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి జిల్లా ప్రజలకు సీఎం ఆర్ ఎఫ్ (చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్) చెక్కులను అందించనున్నారు. జనగామ జిల్లా జనగామ పట్టణం తో పాటు జనగామ మండలం బచ్చన్నపేట, నర్మెట్ట తరిగొప్పుల మండలాలకు చెందిన అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి ఆయా మండలాల ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే ఉంటారు కాబట్టి జిల్లా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే ప్రతినిధులు పేర్కొన్నారు.

# హ్యాట్సాఫ్ టు జనగామ కలెక్టర్

### కలెక్టర్ భాషా వినూత్న పిలుపు

### ఆడంబరాలకు పోకుండా

### ఆదర్శంగా వ్యవహరించండి

### వృధా ఖర్చులు చేయకుండా

### పేదలకు సహకరించండి



జనగామ , జనవరి 2 (రోమింగ్ న్యూస్ ) : ప్రస్తుత కాలంలో ఈ పోటీ ప్రపంచంలో ఎవరికి వారు తమ గొప్పతనాన్ని చాటుకునే విధంగా పుట్టినరోజు వేడుకలను నూతన సంవత్సర ఉత్సవాలను వివాహాది కార్యక్రమాలను జరుపుకోవడం లక్షల రూపాయలు వృధాగా ఖర్చుచేసి పదిమందితో గొప్ప వారిమి అనిపించుకోవడానికి తహతహలాడుతూ ఉండడం మనం సాధారణంగా చూస్తుంటాం . ఈ క్రమంలో దీనికి విరుద్ధంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఒక సందేశాత్మకమైన, వినూత్నమైన, ఆదర్శవంతమైన గొప్ప పిలుపును జిల్లా ప్రజలకు జిల్లా అధికారులకు ఇచ్చారు. అనేక సందర్భాలలో అనేక ఉత్సవాలలో ఆనందంగా ఉండడం తప్పు కాదని ఇతరులను ఆనందపరచడం అవసరమే అయినప్పటికీ ఆయా సందర్భాలలో అత్యంత విలువైన పుష్పగుచ్చాలు అందిస్తూ శాలువాలు గిఫ్టులు ఇస్తూ తమ ప్రేమను గౌరవాన్ని సహజంగా అందరూ పంచుకుంటారని కానీ జనగామ జిల్లాలో మాత్రం దీనికి వ్యతిరేకంగా ఆయా సందర్భాలలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు, పెన్నులు, దుప్పట్లు, స్టేషనరీ లేదా ఇతర స్టేలు సామాగ్రి ఇలా కొన్ని రకాల వస్తువులను అధికారులకు కానీ జిల్లా కలెక్టర్ అయిన తనకు కానీ గిఫ్ట్ గా ఇస్తే మాత్రమే స్వీకరిస్తానని అంతేగాని పుష్పగుచ్చాలు, శాలువాలు, మెమెంటోలు, ఇస్తే స్వీకరించేది లేదని అనేక సందర్భాలలో చెబుతూ వస్తున్నప్పటికీ ఈసారి నూతన సంవత్సర ఉత్సవాల సందర్భంగా ఈ విషయంలో చాలా కచ్చితంగా, ఖరాఖండిగా వ్యవహరించారు .

దీంతో అనేకమంది కింది స్థాయి అధికారులు, ప్రజలు, వివిధ సంఘాల వారు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పేదలకు విద్యార్థులకు అవసరమయ్యే సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ విషయంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ను నిజంగా మనస్ఫూర్తిగా అభినందించాల్సిందే. ఈయన అడుగు జాడల్లో ఇతర అధికారులు, సంస్థలు కూడా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇదే విషయాన్ని అనేక సంస్థలు చెబుతూ అనేక సందర్భాలలో ఆడంబరాలకు పోకుండా అన్నదానం, వస్త్ర దానం చేయండి అని చెబుతూ వస్తున్నప్పటికీ అవి ఆచరణలో అంతగా ఆగుపడడం లేదు . స్వయంగా జిల్లా కలెక్టర్ హెూదాలో ఈ విషయాన్ని ఖచ్చితంగా ప్రకటించడంతో అందరూ విధిగా ఈ క్రమంలో పదిమందికి పనికొచ్చే విధంగా వస్తువులు కలెక్టర్కు అందించడం సంతోషించదగ్గ విషయం. అందుకే అంటారు యధా రాజా తథా ప్రజా అని... ప్రముఖులు, పెద్దలు ఏ విధంగా వ్యవహరిస్తే కింది స్థాయి వారు ఆ విధంగానే వ్యవహరిస్తారు అనేదానికి ఇది చక్కటి ఉదాహరణ. గురువారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధిలో తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ లు, వివిధ సంఘాల బాధ్యులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, తదితరులందరూ కలిసి జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కలెక్టర్ కోరిన విధంగా వినూత్నమైన గిఫ్టులను అందిస్తూ కనిపించింది . జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు కలగాలని, ఆయురారోగ్యాలతో చేపట్టే ప్రతి పనిలో విజయవంతం కావాలని కోరుకుంటున్నానని కలెక్టర్ వెల్లడించారు.

ఈ ఏడాది మరింత మెరుగైన అభివృద్ధికి కృషి చేస్తామని, జిల్లా అభివృద్ధికి అందరూ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొనడం కిందిస్థాయి అధికారులతో మమేకమవుతూ వారిలో ఉత్సాహాన్ని నింపుతూ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందంటూ పలువురు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులకు దుప్పట్లు, నోటు బుక్కులు, పెన్నులనుకలెక్టర్కు అందరూ అందించడంతో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్టు అయింది . తన వద్దకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారి నుంచి పుష్పగుచ్ఛాలు, స్వీట్ లకు బదులుగా దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్సులను స్వీకరించారు.

ముందుగానే కలెక్టర్ పిలుపునివ్వడంతో విశేష స్పందన లభించింది. ఈ మేరకు క్యాంపు కార్యాలయానికి వచ్చిన వారంతా ఆయా వస్తువులతో పెద ఎత్తున వెల్లువలా తరలి వచ్చారు. వారందరి నుంచి స్వీకరించిన ఆ వస్తువులను సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు పంపిణి చేయవలసిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు అండగా నిలబడిన వారందరికీ జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామలో నూతనంగా బాధ్యతలను స్వీకరించిన అడిషనల్ ఎస్పి చేతన్, ఇతర పోలీసు అధికారులతో పాటు, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.






# కొమ్మూరి బర్త్ డే... విశేష సేవా కార్యక్రమాలు

## జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం



జనగామ, జనవరి 2: (రోమింగ్ న్యూస్) జనగామ డిసిసి అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేపట్టిన పలు విశేషాలు సేవా కార్యక్రమాలు పలువురికి ఎంతగానో ఉపయోగపడ్డాయి. గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరుపుకున్న పుట్టినరోజు వేడుకల కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ ఎనిమిది మండలాలు, రెండు మున్సిపాలిటీల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమాన నాయకుడు కొమ్ములు ప్రతాపరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి మరియు మండల నాయకులు ఆధ్వర్యంలో చంపకల్స్ ఆసుపత్రిలో పేషెంట్లకు మరియు వృద్ధులకు పండ్లు మరియు చేశారు. అలాగే జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ %ు% వారాహి హాస్పిటల్ ఆధ్వర్యంలో జరిగిన హెల్త్ మరియు బ్లడ్ డొనేషన్ కార్యక్రమంతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీంతో పేద ప్రజలు తమ కడుపులను నింపినందుకు మనసారా ఆశీర్వదించారు అనంతరం జనగామ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంచారపు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి మహా అన్నదాన కార్యక్రమం మరియు కేక్ కటింగ్ చేసి కేక్ ని అందరికీ పంపిణీ చేస్తూ కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదినాన్ని ఆనందంగా జరుపుకున్నారు . మరోవైపు జనగామలోని 30 వ వార్డులో కాంగ్రెస్ నాయకుడు బొట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 15వ వార్డులో మల్లోజు గిరి బాబు,సిద్ధం శివ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. 19 వ వార్డులో కేక్ కటింగ్ మరియు నూతన వస్త్ర దుకాణం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఉద్దేశించి డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలుపుతూ విశేషమైన సేవా కార్యక్రమాలు నిర్వహించిన అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.







# బీసీల పేరుతో కవిత రాజకీయ డ్రామా

- ముందు బీసీకి పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్, జనవరి 2 :** కవిత రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసం బీసీలపై కపట ప్రేమను ప్రదర్శిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలను అడుగడుగున అణగదొక్కి.. ఇప్పుడు బీసీ జపం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్లుగా ఉందని విమర్శించారు. బీసీ ధర్నా చేయాలని నిర్ణయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బీసీలకు బీఆర్ఎస్ పాలనలో చేసిన అన్యాయాలపై సమాధానం చెప్పిన తర్వాత, ధర్నా చేయాలన్నారు. ఈ మేరకు పలు ప్రశ్నలతో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కవిత బీసీల పేరిట కపట నాటకం మొదలు పెట్టారని విమర్శించారు. పదేండ్లు బీసీలను పట్టించుకోకుండా.. ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందన్ని ÷ర్?అయ్యాడు. 'బీసీలకు అన్యాయం చేసి గొంతు కోసింది బీఆర్ఎస్ పార్టీ. లిక్కర్ స్కాంలో మరకంటించుకున్న కవిత దాన్ని పోగొట్టుకోవడానికి బీసీ డ్రామా చేస్తుంది. ఫస్ట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీ నేతకు అవకాశం ఇవ్వండి.. తర్వాత ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీలకు పెద్దపీట వేస్తుందనడానికి నిదర్శనం నాకు పీసీసీ చీఫ్?గా పదవి ఇచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నం. వారికి మరింత ప్రయోజనకరంగా ఉండేలా సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి ధర్నా చేపట్టడం దురదృష్టకరం. బీసీల అభివృద్ధి కోసం పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన చర్యలు, ప్రస్తుతం ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో చేపట్టిన చర్యలపై కవిత బహిరంగ చర్చకు సిద్ధమా' అని పీసీసీ చీఫ్ సవాల్ చేశారు.

# రైతు భరోసాపై షరతులా?

- వ్యవసాయం చేసుకోనిస్తారా? లేదా?
- అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం
- సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



**హైదరాబాద్, జనవరి 2:** రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు నిబంధనలను పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు షరతులు విధించడమేంటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా అని నిలదీశారు. ఎటువంటి నిబంధనలను విధించకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా నిధులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం నాడు తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులను స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. ఇప్పటికే ప్రజా పాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిన విషయాన్ని గుర్తు చేసిన ఎమ్మెల్సీ కవిత ఇంకెన్ని దరఖాస్తులు తీసుకుంటారని ప్రశ్నించారు. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా లేదా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటూ తిప్పలు పెడుతారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారని అన్నారు. రైతు భరోసాకు షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయాన్ని ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఎండగట్టారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని అన్నారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఏర్పడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని కవిత స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేశారని, దాంతో ప్రజలు ఆ పార్టీ నాయకులపై గుర్రుగా ఉన్నారని తెలిపారు. మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామని, 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని, కళ్యాణ లక్ష్మీ కింద తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు. రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసిన సీఎం, ఇప్పుడు రైతు భరోసాకు షరతులు విధించే ప్రయత్నిస్తూ దగా చేస్తున్నారని చెప్పారు. హామీల అమలుపై ప్రతీ ఒక్కరు గళమెత్తాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అన్నారు. ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వివరించారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా నడవాలని సూచించారు. కేసీఆర్, తాము అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## కల్వకుంట్ల కుటుంబం జైలుకెళ్లక తప్పదు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు



**జనగాం,జనవరి 2 :** మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై మాజీ మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు కేసీఆర్ కుటుంబం పెద్దఎత్తున తెలంగాణ వనరులను కొల్లగొట్టి అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. నీతివంతులం.. నిజాయితీ పరులమని మాట్లాడుతున్న మీ కుటుంబంపై ఎందుకు ఆరోపణలు వస్తున్నాయని నిలదీశారు. కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ కేసులో ఇరుక్కొని తీహార్ జైలులో ఎన్ని రోజులు ఉందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. అలాగే ఫార్ములా ఈ కేసులో రేపో మాపో కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లబోతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు కడియం శ్రీహరి. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, హరీష్ రావు అనేక విధాలుగా సాంకేతిక తప్పులు చేశారని ఆరోపణలు గుప్పించారు. కల్వకుంట్ల కుటుంబం అంతా రేపో మాపో జైలులో ఊచలు లెక్కపెట్టబోతున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. మీరు నిజాయితీపరులు అయితే మీపై ఇన్ని కేసులు ఎందుకు నమోదు అవుతున్నాయని నిలదీశారు. 2014లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు రూ.10 కోట్ల ఆస్తుల లేని మీకు.. ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని.. వందలాది ఎకరాల భూములు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. .

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం తేదీ ఖరారు



**హైదరాబాద్, జనవరి 2 :** చర్లపల్లి రైల్వే టెర్మినల ప్రారంభోత్సవం తేదీ ఖరారైంది. జనవరి 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించనున్నారు. రూ.413 కోట్లతో ఏర్పాటు చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను గతేడాది డిసెంబర్ 28 ప్రారంభించేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో కార్యక్రమం వాయిదా పడింది. మాజీ ప్రధాని మృతి కారణంగా వారం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం సంతాప దినాలు ప్రకటించింది. ఈ మేరకు కార్యక్రమం వాయిదా పడింది. అయితే తాజాగా జనవరి 6వ తేదీన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి నేరుగా పాల్గొనగా.. ప్రధాని మోదీ మాత్రం వర్చువల్‌గా హాజరై రైల్వే టెర్మినల్‌ను ప్రారంభిస్తారు. అయితే రెండు నెలల్లో మొత్తం నాలుగు సార్లు టెర్మినల్ ప్రారంభోత్సవం వాయిదా పడడం రైల్వే వర్గాలను తీవ్రంగా నిరాశపరిచింది. మరో కొత్త తేదీ ప్రకటించడంతో ఈసారైనా ఎలాంటి అవాంతరాలూ లేకుండా కార్యక్రమం జరగాలని రైల్వే అధికారులు, తెలంగాణ వాసులు కోరుకుంటున్నారు. జనవరి 6న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైతే సుమారు 50 వేల మంది ప్రయాణికులకు మోక్షం లభిస్తుంది. గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి వారికి విముక్తి కలుగుతుంది. చర్లపల్లి వద్ద ప్రస్తుతం 26 రైళ్లు ఆగుతుండగా.. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ప్రతి రోజూ 50 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. దీంతో వేగంగా గమ్య స్థానాలకు వెళ్లే అవకాశం ఉంటుంది. రైల్వే అధికారులు ప్రస్తుతం ఇక్కడ 2 ఎంఎంటీఎస్ ప్లాట్‌ఫాంలతో కలిపి మొత్తం 9 ప్లాట్‌ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు రచించారు. వెయిటింగ్ ఏసీ, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు వంటివి సైతం సిద్ధం చేశారు. ఇది ప్రారంభమైతే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లపై ప్రయాణికుల భారం తగ్గనుంది.

## బీఆర్ఎస్‌లో చేరిన పీవీ మహేశ్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 2:** నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.

### ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా

## ఆందోళనలు

**సూర్యాపేట, జనవరి 2:** సూర్యాపేట జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతమవుతున్నాయి. మోతె మండలం రావిపహాడ్‌లో ఎన్ఎంకే బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీపై స్థానికులు కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యజమానులు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేశాయి. బుధవారం రావిపహాడ్‌లోని ఇథనాల్ ఫ్యాక్టరీ ఎదుట వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమను మూసివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఎదుట భారీగా పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఫ్యాక్టరీని నెలకొల్పితే అడ్డుకుంటామని ఆందోళన కారులు హెచ్చరించారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు.



## రైతుబంధు సాయంపై మీనమేషాలు

- రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు
- కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల



నిజామాబాద్, జనవరి 2: సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ధి చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యవహారం సాగిస్తోందని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైందన్నారు.. ప్రస్తుతం యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. రైతుభరోసాపై అన్నదాతల్లో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అయితే రైతుభరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.

## జడ్జిల నియామకాలను వెంటనే చేపట్టండి : వినోద్‌కుమార్



**హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో జడ్జిల నియామకానికి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుంద న్నారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో హైకోర్టు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపాను. 2019 డిసెంబర్ 31 నాడు తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు వచ్చింది. కేసీఆర్ హయాంలోనే మేము పార్లమెంట్‌లో ఒత్తిడి చేసిన ఫలితంగా హైకోర్టు జడ్జిల సంఖ్యను 42కు పెంచారు. తెలంగాణ హైకోర్టుకు 42 మంది జడ్జిలు ఉండాలని నిర్ణయం తీసుకున్నా.. ఎప్పుడూ 23 మందికి మించి భర్తీ చేయడం లేదు. తెలంగాణ జడ్జిల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన వారు ఎవ్వరూ లేరు. పూర్తి స్థాయిలో జడ్జిలను నియమిస్తే దళిత, గిరిజన వర్గాలకు కూడా న్యాయం జరుగుతుంది అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. హైకోర్టులో పెండింగ్ కేసుల సంఖ్య నానాటికి పెరిగి పోతోంది.. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటే తప్ప కేసులు తొందరగా పరిష్కారం కావు. సామాజిక న్యాయం న్యాయ వ్యవస్థలో కూడా పాటించాల్సిందే. వేరే రాష్ట్రాల నుంచి తెలంగాణ హైకోర్టులో నలుగురు జడ్జిలు ఉన్నారు. జడ్జిలు పూర్తి స్థాయిలో ఉంటేనే తెలంగాణకు కూడా న్యాయం జరుగుతుందన్నారు వినోద్ కుమార్. శామీర్ పేటకు మెట్రో రైల్ ప్రాజెక్టు వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాదు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల కష్టాలు పోవాలంటే నాగపూర్ తరహాలో జేబీఎస్ నుంచి శామీర్ పేట వరకు డబుల్ డెక్ ఫ్లై ఓవర్‌ను ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 3
జనవరి 2025





# మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ ముస్తాబు

**న్యూఢిల్లీ, జనవరి 2 :** జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాకు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.



## పరాహా అవతారంలో రామయ్య




దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధ్యయ నోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శనమిస్తున్నారు. ఇందు లో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారం లో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారం లో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చా రు. అనంతరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చకు లు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పోత్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.


– భద్రాచలం, జనవరి 2

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల రాజకీయం

**పోటాపోటీగా ఆప్, బిజెపిల పోస్టర్ల యుద్ధం**

**న్యూఢిల్లీ, జనవరి 2:** అసెంబ్లీ ఎన్నికల వేళ.. దేశ రాజధాని దిల్లీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమ్‌ఆద్మీపార్టీ, భాజపా పోటీపడి వినూత్న ప్రచారం చేస్తున్నాయి. ఒకరి లోపాలను మరొకరు ఎత్తిచూపుతూ, హామీల వర్షం కురిపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భాజపా విడుదల చేసిన పోస్టర్‌కు ఆప్ తనదైనశైలిలో కౌంటర్ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజీవ్రాల్ ఒకే అడ్రస్‌లో వందల సంఖ్యలో బోగస్ ఓట్లు చేర్చారని భాజపా ఎక్స్ వేదికగా ఆరోపించింది. ఇంటి యజమానికి తెలియకుండా నకిలీ ఓటర్లను రిజిస్టర్ చేస్తున్నారని దుయ్యబట్టింది. ఇది కేజీవ్రాల్ కొత్త గేమ్ అంటూ తీవ్ర విమర్శలు చేసింది. ఆప్‌నకు నకిలీ ఓటర్లపై ప్రేమ అనే అర్థం వచ్చేలా ఒక పోస్టర్‌ను షేర్ చేసింది. దీనికి ఆప్ కౌంటర్ ఇచ్చింది. ఆ విమర్శను తిప్పి కొడుతూ 'గోట్' (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్) అంటూ కేజీవ్రాల్ ఉన్న ఒక పోస్టర్ వీడియోను పంచుకుంది. ఇదిలాఉంటే.. దిల్లీలో ఓటర్లకు భాజపా నగదు పంపిణీ చేస్తోందని ఆమ్‌ఆద్మీ పార్టీ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈమేరకు అరవింద్ కేజీవ్రాల్ ఆరెస్సెస్ అధ్యక్షుడు మోహన్ భాగవత్‌కు లేఖ రాశారు. కమలం పార్టీ చేస్తున్న తప్పిదాలను ఆరెస్సెస్ ఆమోదిస్తుందా? అని అందులో ప్రశ్నించారు. ఈ లేఖపై భాజపా స్పందిస్తూ.. ఇలా మీడియా దృష్టిని ఆకర్షించడం కోసం ఆరెస్సెస్ అధ్యక్షుడికి లేఖ రాయడానికి బదులు ఆ సంస్థ నుంచి సేవా స్ఫూర్తిని నేర్చుకోవాలని కేజీవ్రాల్‌కు హితవు పలికింది. దేశ రాజకీయాల్లోనే ఆప్ అవిశ్వసనీయ పార్టీకి ఉదాహరణ అని, దీనిని ప్రజలు అర్థం చేసుకున్నారని భాజపా అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ఎదురుదాడి చేశారు. అబద్ధాలు చెప్పడం మానుకోవడానికి నూతన సంవత్సరం రోజున కేజీవ్రాల్ తీర్మానించుకోవాలని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ కేజీవ్రాల్‌కు మరో లేఖ రాశారు.




# డ్యూటీ విషయంలో పోలీసుల మధ్య గొడవ

**సూర్యాపేట, జనవరి 2:** పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పీఎస్‌లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హెూంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు. అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలేక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రితితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడుతుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.




# 3,41,313

## రెండు విడతల్లో పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

**నిజామాబాద్, జనవరి 2 :** ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్ లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయంశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హార్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్దిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.



# అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు

వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి. భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

ప్రతి అక్షరం ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం 3
జనవరి 2025



# నలుగురికి ఖేల్‌రత్న

- 32మందికి అర్జున అవార్డులు
- ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలు
- ధ్యాన్‌చందన్‌పురస్కారాలు ప్రకటించిన కేంద్రం
- 17న అందించనున్న రాష్ట్రపతి ముర్ము
- అర్జున అవార్డుకు ఇద్దరు తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు
- తెలంగాణ నుంచి దీప్తి జివాంజి, ఏపీ నుంచి జ్యోతి



మొదటి పేజీ తరువాయి

చెస్ విభాగంలో డి.గుకేశ్, హాకీ విభాగంలో హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ విభాగంలో ప్రవీణ్ కుమార్, షూటింగ్ విభాగంలో మను బాకర్‌ను ఈ అవార్డులు వరించాయి. అలాగే, 32మందిని అర్జున, ఐదుగురికి ద్రోణాచార్య పురస్కారాలకు ఎంపిక చేశారు. అర్జున పురస్కారాలు దక్కించుకున్నవారిలో 17మంది పారా అథ్లెట్స్ ఉండటం విశేషం. జనవరి 17న ఉదయం 11గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా వీరంతా పురస్కారాలను అందుకుంటారని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడామంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. భారత స్వాతంత్ర్యం వచ్చాక.. ఒకే ఒలింపిక్ గేమ్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి అథ్లెట్‌గా మను బాకర్ ఘనత సాధించింది. 2024 పారిస్ ఒలింపిక్స్ షూటింగ్ వ్యక్తిగత విభాగంతోపాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్యాలను సొంతం చేసుకుంది. తొలి జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ప్రకటించిన జాబితాలో పేరు ఉండటంతో క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విజేతగా నిలిచి చరిత్ర సృష్టించిన గుకేశ్‌కు ఖేల్ రత్న అవార్డు వరించింది. ఫైనల్‌లో చైనా ప్లేయర్‌పై అద్భుత విజయంతో ఛాంపియన్‌గా నిలిచాడు. ఒలింపిక్స్‌లో వరుసగా భారత్ రెండో పతకం సాధించడంలో హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలక పాత్ర పోషించాడు. పారాలింపిక్స్‌లో ప్రవీణ్ కుమార్ హై జంప్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇక అర్జున అవార్డులు దక్కిన వారిలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉన్నారు. జ్యోతి యర్రాజి (అథె టిక్స్),దీప్తి జువ్వాంజి ఉన్నారు. ఇక మిగిలిన వారిలో అన్ను రాణి (అ థెటిక్స్), నీతు (బాక్సింగ్), స్వీటీ బురా (బాక్సింగ్), అవంతిక అగర్వాల్ (చెస్), సలీమా (హాకీ), అభిషేక్ (హాకీ), సంజయ్ (హాకీ), జర్మన్‌ప్రీత్ సింగ్ (హాకీ), సుఖ్‌జీత్ సింగ్ (హాకీ), స్వప్నిల్ సురేష్ కుసాలే (షూటింగ్), సరబ్‌జోత్ సింగ్ (షూటింగ్), అభయ్ సింగ్ (స్క్వాష్), సజన్ ప్రకాశ్ (స్విమ్మింగ్),అమన్ (రెజ్లింగ్),రాకేశ్ కుమార్ (పారా ఆర్చర్),ప్రీతి పాల్ (పారా అథ్లెటిక్స్),అజీత్‌సింగ్ (పారా అథ్లెటిక్స్),సచిన్ సర్జేరావు ఖిలారి (పారా అథ్లెటిక్స్),ప్రణవ్ సూర్మ (పారా అథ్లెటిక్స్),హెచ్. హోకాటో సీమ(పారా అథ్లెటిక్స్), సిమ్రాన్ (పారా అథ్లెటిక్స్), నవ్‌దీప్ (పారా అథ్లెటిక్స్), నితీశ్ కుమార్ (పారా బ్యాడ్మింటన్), తులసీమతి మురుగేశన్ (పారా బ్యాడ్మింటన్), నిత్య శ్రీ సుమతి శివన్ (పారా బ్యాడ్మింటన్), మనీశా రాం దాస్ (పారా బ్యాడ్మింటన్), కపిల్ పర్మార్ (పారా జుడో),మోనా అగర్వాల్ (పారా షూటింగ్), రుబినా ఫ్రాన్సిస్ (పారా షూటింగ్), అర్జున అవార్డ్స్ (లైఫ్‌టైమ్), సుచా సింగ్ (అథెటిక్స్), మురళీకాంత్ రాజారాం పెట్కర్ (పారా స్విమ్మింగ్) ఉన్నారు. ఇక ద్రోణాచార్య అవార్డులు (కోచ్‌లు) దక్కించుకున్న వారిలో సుభాష్ రాణా (పారా షూటింగ్), దీపాలీ దేశ్‌పాండే (షూటింగ్), సందీప్ సంగ్వాన్ (హాకీ), లైఫ్‌టైం కేటగిరీలో.. మురళీధరన్ (బ్యాడ్మింటన్), అర్మాండో ఆగ్నెలో కొలాకో (ఫుట్‌బాల్) ఉన్నారు.

## రోహిత్ శర్మ రిటైరైతే అస్సలు షాక్ అవ్వను

**భారత్ మాజీ కోచ్, మాజీ క్రికెటర్, కమెంటెటర్ రవి శాస్త్రి**



గత కొన్ని రోజులుగా రోహిత్ శర్మ రిటైర్మెంట్ పై ఊహాగానాలు కొనసాగుతోన్నాయి. ముఖ్యంగా అతడు టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకుంటాడని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో రోహిత్ ఘోరంగా విఫలమయ్యారు. ఐదు ఇన్నింగ్స్‌లలో నాలుగు సింగిల్ డిజిట్ స్కోర్‌లను నమోదు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో 6.2 సగటుతో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతన్ని జట్టు నుంచి తప్పించాలని డిమాండ్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో టెస్ట్ క్రికెట్ రోహిత్ వీడ్కోలు పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్ తర్వాత రోహిత్ రిటైర్మెంట్ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఐదో టెస్ట్ కోసం రెగ్యులర్ కెప్టెన్ ప్లేయింగ్ 11లో కనిపిస్తాడో లేదో నిర్ధారించడానికి గంభీర్ నిరాకరించాడు. తాజాగా రోహిత్ ఆటపై భారత్ మాజీ కోచ్, మాజీ క్రికెటర్, కమెంటెటర్ రవి శాస్త్రి స్పందించారు. అతని కష్టాలు కొనసాగితే రోహిత్ కెరీర్ త్వరగా ముగియవచ్చని పేర్కొన్నాడు. పెర్త్‌లో జరిగిన ఓపెనింగ్ టెస్ట్‌కు భారత కెప్టెన్ దూరమయ్యాడు. కానీ అతను లేకుండానే జట్టు విజయం సాధించగలిగిందని గుర్తు చేశాడు. "అతను తన కెరీర్‌పై కాల్ తీసుకుంటాడు. అయితే అతనేమి యువకుడు కాదు. రోహిత్ శర్మ రిటైరైతే అస్సలు షాక్ అవ్వను" అని శాస్త్రి పేర్కొన్నాడు. చాలా మంది యువ ఆటగాళ్లు ఉన్నారని చెప్పాడు. నాణ్యమైన ఆటగాడు శుభ్‌మన్ గిల్ ఉన్నాడు. కానీ అతను ఆడలేదు. అతను బెంచ్ మీద కూర్చుని ఏమి చేస్తున్నాడు అని ప్రశ్నించాడు. సిడ్నీలో జనవరి 3 నుంచి ఐదో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఆడే భారత జట్టులో కీలక మార్పులు చేసే అవకాశం కనిపిస్తోంది. తుది జట్టులో రోహిత్ శర్మ, రిషబ్ పంత్ ఆడడంపై సందిగ్ధత కొనసాగుతోంది.

## దీప్తి జువాంజికి అర్జున అవార్డు

**పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ కైవసం**




**హైదరాబాద్, జనవరి 2 :** తెలంగాణ అమ్మాయి దీప్తి జువాంజికి అర్జున అవార్డ్ వరించింది. దీప్తితో పాటు మరో తెలుగు యువతి అర్జున అవార్డుకు ఎంపిక అయ్యింది. విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజి కూడా అర్జున అవార్డ్‌కు ఎంపికయ్యింది. వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరుగిన పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్న విషయం తెలిసిందే. 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్‌లో 55.82 సెకన్‌లలో రేస్‌ని కంప్లీట్ చేసి తెలంగాణ యువతి కాంస్య పతకం కొల్లగొట్టింది. తద్వారా పారాలింపిక్స్‌లో ఇంటలెక్చువల్ ఇంపెయిర్మెంట్ విభాగంలో భారత్‌కు తొలి ఒలంపిక్ మెడల్ సాధించిన అ÷–లథెట్‌గా దీప్తి దీప్తి జివాంజి రికార్డ్ క్రియేట్ చేసింది. దీనికి ముందు జపాన్?లో జరిగిన వరల్డ్ పారా అ÷–లథెటిక్స్ ఛాంపియన్షిప్‌లోను 400ల మీటర్ల రేస్‌ను 55.07 సెకన్లలో పూర్తి చేసి దీప్తి సరికొత్త చరిత్ర సృష్టించింది. చిన్నప్పటి నుంచి మానసిక ఎదుగుదల సమస్యతో ఇబ్బంది పడ్డ దీప్తి.. ఖమ్మం డిస్ట్రిక్ అ÷–లథెటిక్ మీట్?లో కోచ్ నాగపూరి రమేష్ కంట్లో పడింది. దీప్తి అద్భుత టాలెంట్‌ను గుర్తించిన కోచ్ రమేష్.. ఆమెను హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పు÷–లలెల గోపిచంద్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ట్రెయినింగ్ ఇప్పించారు. హైదరాబాద్‌లో మెరుగులు దిద్దుకున్న దీప్తి తన సత్తా ఏంటో ప్రపంచానికి చూపించింది. పారిస్ పారాలింపిక్స్?లో మెడల్ గెలవడం ద్వారా దీప్తి పేరు తెలంగాణతో పాటు యావత్ దేశవ్యాప్తంగా మోరు మోగిపోయింది. ఈ నేపథ్యంలోనే విశ్వ క్రీడల్లో పతకం సాధించి దేశ జెండాను ప్రపంచ వేదికలపై రెపరెపలాడించిన దీప్తిని కేంద్రం అర్జున అవార్డుతో సత్కరించింది.

## క్రీడాకారులకు ప్రోత్సాహం

**దీప్తి జివాంజికి సీఎం రేవంత్ అభినందనలు**



**హైదరాబాద్, జనవరి 2 :** తెలంగాణ అమ్మాయి, పారిస్ పారాలింపిక్స్ పతక విజేత దీప్తి జివాంజి అర్జున అవార్డుకు ఎంపికైన సందర్భంగా దీప్తి జివాంజికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శభాకాంక్షలు తెలిపారు. పారాలింపిక్స్‌లో భారత్ తరఫున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జివాంజి విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024కు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి దీప్తికి రూ.1 కోటి నగదు బహుమతితో పాటు గ్రూప్–2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, వరంగల్‌లో 500 గజాల స్థలం కేటాయించిన విషయం తెలిసిందే. తెలంగాణ యువ క్రీడాకారులు మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే, క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డుకు ఎంపికైన గుకేష్ (చెస్), హర్మన్ ప్రీత్ సింగ్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (ప్యారా అ÷–లథెటిక్స్), మను బాకర్ (షూటింగ్)లకు సైతం సీఎం రేవంత్ కంగ్రాట్స్ చెప్పారు. వీరితో పాటు 2024కు సంబంధించి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్జున, ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైన క్రీడాకారులు, కోచ్‌లకు కూడా రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## తుది జట్టు కూర్పుపై సమాలోచనలు

- కసరత్తు చేస్తున్న గంభీర్, రోహిత్
- రిషబ్ పంత్ స్థానంలో ధృవ్ జురెల్ జట్టులోకి?
- పిచ్ పరిశీలించిన తర్వాతే ప్రకటిస్తామన్న గంభీర్



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీలో జరగబోయే ఐదో టెస్ట్ లో గెలవాలన టీమిండియా పట్టుదలగా ఉంది. అయితే తుది జట్టు కూర్పుపై జట్టు మేనేజ్ మెంట్ చర్చలు కొనసాగిస్తోంది. ఇండియా ఈ సిరీస్ లో మ్యాచ్ మ్యాచ్ కు మార్పులు చేస్తూనే వచ్చింది. మొదటి మ్యాచ్ లో రోహిత్ ఆడలేదు. మొదటి మ్యాచ్ లో ధృవ్ జురెల్, పడిక్కల్ ఆడాడు. రెండో టెస్ట్ కు వచ్చేసారికి రోహిత్, శుభ్ మన్ గిల్, రవిచంద్రన్ అశ్విన్ జట్టులోకి వచ్చారు. రెండో టెస్ట్ నుంచి వాషింగ్టన్ సుందర్, ధృవ్ జురెల్, పడిక్కల్ తప్పించారు. మూడో టెస్ట్ కు వచ్చేసారికి అశ్విన్ స్థానంలో రవీంద్ర జడేజాను తీసుకున్నారు. హర్షిత్ రాణా స్థానంలో ఆకాశ్ దీప్ ను తీసుకున్నారు. నాలుగో టెస్ట్ కు వచ్చేసారికి గిల్ తప్పించి అతన స్థానంలో వాషింగ్టన్ సుందరు తీసుకున్నారు. అయితే రెండు మూడు టెస్ట్ ల్లో బ్యాట్స్ మెన్లు మార్చలేదు. కానీ నాలుగో టెస్ట్ లో శుభ్ మాన్ గిల్ తప్పించారు. అయినప్పటికీ భారత్ ఓడిపోయింది. దీంతో ఐదో టెస్ట్ జట్టు కూర్పులో కీలక మార్పు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆకాశ్ దీప్ గాయం కారణంగా చివరి టెస్ట్ కు దూరమయ్యాడు. అతడి స్థానంలో ఎవరిని తీసుకుంటారనేది స్పష్టత లేదు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ ప్రస్తుతం %శ×%లో రిషబ్ పంత్ స్థానం గురించి చర్చిస్తున్నట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పేర్కొంది. మెల్ బోర్న్ లో రిషబ్ పంత్ ఆటతీరును మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తప్పబట్టిన తీరు తెలిసిందే. దీంతో రిషబ్ పంత్ స్థానంలో ధృవ్ జురెల్ తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంత్ ఈ సిరీస్ లో ఏడు ఇన్నింగ్స్‌లలో కేవలం 154 పరుగులు చేశాడు. దీంతో అతన్ని తప్పించాలని డిమాండ్ వచ్చింది. అయితే పెర్త్ టెస్ట్ లో ఆడిన ధృవ్ జురెల్ ఆకట్టుకోలేకపోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లో 11, 1 పరుగులు చేశాడు. అంతే కాకుండా వాషింగ్టన్ సుందర్, జడేజా ల్లో ఒకరిని మాత్రమే తుది జట్టుకు తీసుకునే అవకాశం ఉంది. ఆకాశ్ దీప్ స్థానంలో రాణాను తీసుకునే అవకాశం ఉంది. లేకుంటే ప్రసిద్ధ్ కృష్ణను కూడా తీసుకునే అవకాశం ఉంది. అతనికి ఈ సిరీస్ లో ఆడే అవకాశం లభించలేదు. పిచ్ పరిశీలించిన తర్వాతే తుది జట్టును ప్రకటిస్తామని కోచ్ గంభీర్ స్పష్టం చేశాడు.

## 450 కోట్ల రూపాయల భారీ స్కాం

**శుభ్‌మన్ గిల్, మరో ముగ్గురు క్రికెటర్లకు సీఐడీ సమన్లు**

క్రికెట్ ప్రపంచంలో సంచలనం.. నలుగురు భారత క్రికెట్ ఆటగాళ్లకు గుజరాత్ రాష్ట్ర సీఐడీ క్రైం బ్రాంచ్ నోటీసులు పంపించింది. శుభమన్ గిల్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, మోహిత్ శర్మ ఈ నోటీసులు అందుకున్నవారు. వీరికి నోటీసులు అందజేయడానికి కారణం 450 కోట్ల రూపాయల భారీ స్కాంలో వీరి పాత్ర ఉందని భావించటమే. భూపేంద్రసింగ్ అనే వ్యక్తి భారతదేశంలో పోంజీ స్కీమ్ నిర్వహణకు పేరుగాంచాడు. అతనికి బీజెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనే కంపెనీ ఉంది. గుజరాత్ రాష్ట్రంలో 2020 నుంచి 2024 మధ్య కాలంలో అతను 17 కార్యాలయాలను ప్రారంభించి, "లక్ష పెట్టుబడికి మూడు లక్షల లాభం" అని చెప్పి 11 వేల మందినుంచి 450 కోట్లు సేకరించాడు.అయితే ఆ తర్వాత కంపెనీలు మూసివేసి తప్పించుకున్నాడు. ఈ కేసులోనే నలుగురు క్రికెటర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో భూపేంద్రసింగ్ ను విచారించగా, నలుగురు క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టినట్లు బయటపడింది. శుభ్ మన్ గిల్: రూ. 1.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. మోహిత్ శర్మ: రూ. 50 లక్షలు పెట్టుబడి పెట్టారు. సాయి సుదర్శన్: రూ. 45 లక్షలు పెట్టారు. రాహుల్ తెవాటియా: సుమారు రూ. 1 కోటి పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. గుజరాత్ సీఐడీ అధికారికంగా శుభ్ మన్ గిల్ పెట్టుబడి మొత్తాన్ని వెల్లడించగా, మిగతా క్రికెటర్ల వివరాలను ఇంకా ప్రకటించలేదు. ఈ స్కీమ్ కింద వసూలు చేసిన 450 కోట్ల రూపాయలతో భూపేంద్రసింగ్ ఇళ్లు, స్థలాలు, భూములను కొనుగోలు చేశారని పోలీసులు చెబుతున్నారు. క్రికెటర్లు ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడంతో, అది ఒక ఆమోదయోగ్యమైన ప్రణాళికగా కనిపించి, మరింత మంది ఆ ఫిర్యాదులలో భాగమయ్యారని విచారణలో తేలింది. క్రికెటర్ల పేరు వాడుకొని ప్రజలను ఆకర్షించినట్లు పోలీసులు చెబుతున్నారు. భూపేంద్రసింగ్ కంపెనీలో పెట్టుబడి పెట్టిన ప్రజలు చివరికి మోసపోయి, పెట్టిన మొత్తాన్ని కూడా తిరిగి పొందలేకపోయారని అంటున్నారు. ప్రస్తుతం భూపేంద్రసింగ్ పోలీస్ కస్టడీలో ఉన్నాడు. అతని వద్ద నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా నలుగురు క్రికెటర్లకు నోటీసులు పంపారు. శుభ్ మన్ గిల్ ప్రస్తుతం ఆస్ట్రేలియా టూర్‌లో ఉండగా, భారత్‌కు వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతారని భావిస్తున్నారు.





ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News




# ఆ సినిమాతో నా జీవితం మారింది



ప్రపంచ మానవాళి అంతా.. గత ఏడాదికి విడ్కోలు పలికి, కొత్త ఏడాదికి స్వాగతం పలికేశారు. గత జ్ఞాపకాలను మనసులోనే దాచుకొని, కొత్త ఏడాది ఇచ్చే అనుభూతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల రష్మిక పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఇన్నాళ్ల జీవితంలో మీకు గుర్తుండిపోయిన మధుర జ్ఞాపకం ఏంటి? అనే ప్రశ్న రష్మికకు ఎదురైంది. దానికి ఆమె సమాధానమిస్తూ.. '2016 డిసెంబర్ 30.. ఆ రోజును నా జీవితంలో మరిచిపోలేను. ఎందుకంటే.. నా తొలి సినిమా 'కిరాక్ పార్టీ' విడుదలైంది ఆ రోజే. ఆ సినిమాతో నా జీవితమే మారిపోయింది. ఆ సినిమాతో కన్నడలో బిజీ అయ్యాను. నా టాలీవుడ్ డెబ్యూ 'చలో' సినిమా ఛాన్స్ నాకొచ్చిందంటే.. కారణం 'కిరాక్ పార్టీనే'. ఆ సినిమా చూసే 'చలో'లో నన్ను తీసుకున్నారు. ఆ తర్వాత నా కెరీర్ సమూలంగా మారిపోయింది. ఇప్పుడంతా నన్ను నేషనల్ క్రష్ అంటున్నారంటే.. దాని వెనుక 'కిరాక్ పార్టీ' సినిమానే ఉంది. అందుకే.. ఆ సినిమా విడుదల డేట్ నాకు ప్రత్యేకం.' అంటూ గుర్తుచేసుకున్నది అందాల రష్మిక.



# మాళ్వీ మల్హోత్రా గ్లామరస్ లుక్స్



తెలుగు, హిందీ, మలయాళం మరియు తమిళ చిత్రాలలో తన విశేషమైన పనికి పేరుగాంచిన ప్రశంసలు పొందిన భారతీయ నటి మాళ్వీ మల్హోత్రా తన నిష్కళంకమైన శైలితో తన అభిమానులను ఎప్పుడూ ఆశ్చర్యపరచదు. ఆమె 2017లో హిందీ టీవీ సీరియల్ "ఉడాన్"తో తొలిసారిగా నటనారంగంలోకి ప్రవేశించింది. ఆ తర్వాత 2018లో కామెడీ-డ్రామా చిత్రం "హెూటల్ మిలన్"తో హిందీ చిత్రసీమలో ఒక ముద్ర వేసింది. ఇటీవల 2023లో కనిపించింది. "తిరగబడరా సామి", మల్హోత్రా రెండు మరియు రెండింటిలోనూ శాశ్వతమైన ముద్ర వేస్తూనే ఉంది ఆఫ్-స్క్రీన్. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలలో మాళ్వీ మల్హోత్రా అద్భుతంగా ఉంది. మల్హోత్రా యాక్సెసరీలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆమె తన చీర యొక్క గాంభీర్యాన్ని పెంపొందించే స్టేట్‌మెంట్ చెవిరింగులను ఎంచుకుంది. హార్ట్ ఎమోజితో క్యాప్షన్ ఉంది.

# కాంచన-4లో నాయికగా పూజాహెగ్డే

రెండేళ్లుగా మంచి విజయం కోసం నిరీక్షిస్తోంది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. గత ఏడాది ఈ భామ తెరపై కనిపించలేదు. సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉండాలని నిర్ణయించుకున్నానని, అందుకే కాస్త బ్రేక్ తీసుకున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ప్రస్తుతం ఈ భామ భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తమిళంలో దళపతి విజయ్, సూర్య చిత్రాల్లో నాయికగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నది. ఈ సినిమాలు తనకు బ్రేక్‌నిస్తాయని, నాయికగా తిరిగి పూర్వ వైభవాన్ని సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తోంది.తాజాగా ఈ అమ్మడు తమిళంలో మరో బంపరాఫర్‌ను చేజిక్కించుకుంది. రాఘవ లారెన్స్ 'కాంచన-4' చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించనుందని గత కొద్దినెలలుగా వార్తలొస్తున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఆమె దాదాపుగా ఖరారయ్యారని తెలిసింది. ఇందులో పూజాహెగ్డే డెవిల్ రోల్‌లో నటించనుందని అంటున్నారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986